ChimataMusic.com

# మల్లికా.. నవమల్లికా..

**చిత్రం: బంగారుబావ (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

మల్లికా..ఆ ఆ.. ఆ అ ఆ..

మల్లికా.. నవమల్లికా..

మదనోత్సవ సంగీత సంచిక

మల్లికా.. నవమల్లికా..

మదనోత్సవ సంగీత సంచిక

రగిలే వేసవి రాగ మాలిక..

మధుర శరదృతు మౌన గీతిక

రగిలే వేసవి రాగ మాలిక..

మధుర శరదృతు మౌన గీతిక

ప్రేమిక మానస లగ్న పత్రిక..

పులకింతల తొలిచూలు పుత్రిక..

మల్లికా..ఆ ఆ.. ఆ అ ఆ..

## చరణం 1:

ఎల మావులలో.. విరితావులలో..
మనసున కోయిలలెగసే వేళ..

వయసంతా వసంత గానమై..
జనియించిన యువ కావ్య కన్యక..
మరులు గొలుపు మరుని బాణ దీపిక..

మల్లికా..ఆ ఆ.. ఆ అ ఆ..

## చరణం 2:

తొలి కోరికలే.. అభిసారికలై.. వలపుల కౌగిట బిగిసే వేళ..
తొలి కోరికలే.. అభిసారికలై.. వలపుల కౌగిట బిగిసే వేళ..

ఆ సొగసే అమృతాభిషేకమై..
ఆ సొగసే అమృతాభిషేకమై..

తనియించిన భువిలోని తారక..
మనసు తెలుపు తెలుపు నీదె మల్లిక..
నా చంద్ర కైతిక..

మల్లికా.. నవమల్లికా..
మదనోత్సవ సంగీత సంచిక
మల్లికా..ఆ ఆ.. ఆ అ ఆ..